జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 27 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 10

# కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన గరిమ అగ్రవాల్



శుభాకాంక్షలు తెలియజేసిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా అధికారులు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**
జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ అక్టోబర్ 23 వ తేదీ 2025 న బాధ్యతలు స్వీకరించారు. గరిమ అగ్రవాల్ గారిని కలెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కు అర్చకులు ఆశీర్వచనం అందించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రావణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక వినోదాలతో తగ్గుతున్న ప్రాచుర్యం.. ఒకప్పుడు పండుగల సందడి నేడు జ్ఞాపకాలలో మాత్రమే



# కనుమరుగవుతున్న జాజిరి ఆట

గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టిన జాజిరి ఆటకు సంక్షోభం ...

ఆధునిక జీవనశైలి ప్రభావంతో యువత దూరం

సంప్రదాయం మాయమవుతున్నదా...?

పునరుజ్జీవనానికి చర్యలు తీసుకోవాలని నిపుణుల సూచన...

గ్రామీణ జీవన శైలిలో ఎన్నో విలువలు, సంప్రదాయాలు దాగి ఉన్నాయి. ఆ సంప్రదాయాల్లో భాగంగా ఒకప్పుడు ప్రతి గ్రామంలోనూ సందడి చేసిన జాజిరి ఆట నేడు కనుమరుగవుతున్న దశకు చేరుకుంది. ఒకప్పుడు పండుగలు, జాతరలు, శుభకార్యాల సందర్భంగా గ్రామం మొత్తం ఒక్కచోట చేరి ఉత్సాహంగా ఆడుకునే ఈ ఆట ఇప్పుడు కేవలం పెద్దల జ్ఞాపకాలలో మాత్రమే మిగిలిపోతోంది.

2

# పిల్లల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

2





# నల్లగొండ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

2





# నల్లగొండ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్ , ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను ధర్మకర్తలు,అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. గురువారం శ్రీ లక్ష్మీనర్సింహస్వామి వారిని దర్శించుకొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో నిర్మించిన ప్రహారీ గోడను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నల్లగొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు–జాతరకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు సమకూర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బండారుపలెల్లి లక్ష్మణ్, కార్యనిర్వహణాధికారి నాగుల అనిల్ కుమార్, ధర్మకర్తలు గాజుల అంజయ్య, బుత్కూరి శ్రీనివాస్, కందుకూరి లక్ష్మిరాజం చారి, జినుక శ్రీనివాస్, కవ్వంపల్లి మహేష్, గోలి లక్ష్మి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మల్లేశం, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి మామిడి అనిల్ తోపాటు పలువురు ధర్మకర్తలు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న జాజిరి ఆట

**ఆధునిక వినోదాలతో తగ్గుతున్న ప్రాచుర్యం..**
**ఒకప్పుడు పండుగల సందడి నేడు జ్ఞాపకాలలో మాత్రమే**
**గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టిన జాజిరి ఆటకు సంక్షోభం ...**
**ఆధునిక జీవనశైలి ప్రభావంతో యువత దూరం**
**సంప్రదాయం మాయమవుతున్నదా...?**
**పునరుజ్జీవనానికి చర్యలు తీసుకోవాలని నిపుణుల సూచన...**



**రామడుగు, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :** గ్రామీణ జీవన శైలిలో ఎన్నో విలువలు, సంప్రదాయాలు దాగి ఉన్నాయి. ఆ సంప్రదాయాల్లో భాగంగా ఒకప్పుడు ప్రతి గ్రామంలోనూ సందడి చేసిన జాజిరి ఆట నేడు కనుమరుగవుతున్న దశకు చేరుకుంది. ఒకప్పుడు పండుగలు, జాతరలు, శుభకార్యాల సందర్భంగా గ్రామం మొత్తం ఒక్కచోట చేరి ఉత్సాహంగా ఆడుకునే ఈ ఆట ఇప్పుడు కేవలం పెద్దల జ్ఞాపకాలలో మాత్రమే మిగిలిపోతోంది. జాజిరి ఆట అనేది కేవలం వినోదం మాత్రమే కాదు. ఇది ఒక సామూహిక సాంస్కృతిక ప్రక్రియ. గ్రామ ప్రజల మధ్య ఐక్యతను పెంచే వేదిక. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ పాల్గొని ఆనందించే ఈ ఆటలో పాటలు, లయ, క్రమశిక్షణ, సమన్వయం అన్నీ కలిసివుండేవి. ఒక గ్రామం యొక్క జీవనోత్సాహం, ఆనందం ఈ ఆటలో ప్రతిబింబించేది.

### ఒకప్పుడు పండుగ అంటే జాజిరి ఆటే

గ్రామాల్లో సంక్రాంతి, దసరా, శివరాత్రి వంటి పండుగల సందర్భంగా రాత్రంతా సాగిన జాజిరి ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవి. గ్రామ యువత, మహిళలు, పిల్లలు అన్నివర్గాల వారు ఒకచోట చేరి పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఆడే ఈ ఆట పండుగకు మరింత శోభను చేకూర్చేది. పెద్దలు చెబుతున్నట్లు, “ఆ రోజుల్లో టీవీలు, మొబైళ్లు లేవు. జాజిరి ఆటే మా వినోదం. ఆ ఆటలో ఉన్న ఆనందం మాటల్లో చెప్పలేం” అని గుర్తుచేసుకుంటున్నారు.

### ఆధునిక ప్రభావం సంప్రదాయం వెనుకబడిన దృశ్యం..

కాలక్రమేణా జీవనశైలిలో వచ్చిన మార్పులు సంప్రదాయ ఆటలపై తీవ్ర ప్రభావం చూపించాయి. టెలివిజన్, స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగం పెరగడంతో యువత బయటకు వచ్చి ఆడుకునే పరిస్థితి తగ్గిపోయింది. ఫలితంగా జాజిరి ఆట వంటి పల్లె సంప్రదాయాలు క్రమంగా కనుమ–రుగవుతున్నాయి. ఇంకా గ్రామాల్లో కూడా ఆధునికీకరణ పెరగడంతో పండుగల నిర్వహణలో మార్పులు చోటుచేసుకున్నాయి. పాత సంప్రదాయాలకు ప్రాధాన్యం తగ్గిపోవడం, సమయం లేకపోవడం వంటి కారణాలు కూడా ఈ ఆట కనుమరుగవ్వడానికి దారితీశాయి.

### యువతలో అవగాహన లోపం

ప్రస్తుతం యువతలో చాలా మందికి జాజిరి ఆట గురించి సరైన అవగాహన కూడా లేదు. కొంతమంది పేరు మాత్రమే విన్నా, ఆ ఆట ఎలా ఆడాలో తెలియని పరిస్థితి ఉంది. ఇది భవిష్యత్ తరాలకు సంప్రదాయం చేరకపోవడానికి ప్రధాన కారణంగా మారుతోంది.

### పునరుద్ధరణకు చర్యలు అవసరం

సాంస్కృతిక నిపుణులు, పెద్దలు సూచిస్తున్న ప్రకారం జాజిరి ఆట వంటి సంప్రదాయ ఆటలను కాపాడుకోవడం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. పాఠశాలల్లో, కళాశాలల్లో సంప్రదాయ ఆటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. గ్రామ స్థాయిలో పండుగల సందర్భంగా ఈ ఆటలను తిరిగి ప్రోత్సహించాలి. ప్రభుత్వం కూడా గ్రామీణ సంస్కృతిని పరిరక్షించే దిశగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తే జాజిరి ఆటకు మళ్లీ పూర్వ వైభవం వచ్చే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సంప్రదాయాలు ఒక జాతి ఆత్మ. జాజిరి ఆట వంటి పల్లె సంస్కృతిని ప్రతిబింబించే కళలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత. మారుతున్న కాలానికి అనుగుణంగా సంప్రదాయాలను కూడా ముందుకు తీసుకెళ్లగలిగితేనే భవిష్యత్ తరాలు వాటి విలువను అర్థం చేసుకుంటాయి. లేకపోతే జాజిరి ఆట వంటి ఎన్నో సంప్రదాయాలు చరిత్ర పుటల్లోనే పరిమితమయ్యే ప్రమాదం ఉంది.

# పిల్లల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి , ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):: పిల్లల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి చేయాలని నోజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శక్తి కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లోని ఉపాధ్యాయులు, విద్యార్థులకు మధ్య మంచి కనెక్షన్ ఏర్పడాలని చేపట్టిన శక్తి కార్యక్రమం మంచి ఫలితాలు అందించిందని అన్నారు. శక్తి కార్యక్రమం అమలు వల్ల పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, వారి విద్యా ప్రమాణాలు కూడా మెరుగ్గా అయ్యాయని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ మరిన్ని మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పాఠాలు బోధించడమే కాకుండా పిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రేమ చూపెడితే మంచి కనెక్టివిటీ ఏర్పడుతుందని, దీని కారణంగా విద్యార్థులు మంచి స్థాయికి ఎదిగేందుకు మనం మార్గదర్శకం చూపే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో చేపట్టిన శక్తి కార్యక్రమం జిల్లాలో విజయవంతమైందన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు పిఎం. షేక్ ,జిసిడిఓ కవిత,మండల విద్యా ధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.







# లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పుస్తకావిష్కరణ

గంభీరావుపేట, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :



గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున ఘనంగా పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు 60 మంది విద్యార్థులచే రచించబడిన కవితా సంపుటి గునుగుపూలు పుస్తకం లింగన్నపేట పాఠశాలలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి సంటి గంగారాం, బాలసాహితీవేత్త పెందోట వెంకటేశ్వర్లు, వాసరవేని పరుశరాములు, తెలంగాణ సారస్వత పరిషత్ సభ్యులు, బాల సాహితివేత్త, గరిపల్లి అశోక్ , గ్రామ సర్పంచ్, పిట్ల ఎల్లయ్య గ్రామపంచాయతీ పాలకవర్గం, పాల్గొని విద్యార్థుల కవితలను ప్రశంసించడం జరిగింది. కవులు సమాజాన్ని మేల్కొల్పేవారని, సమాజంలో ఉన్న కుళ్ళును కడిగే సబ్బు వంటిది కవిత్వమని, కవులుగా మారే వారి ఆలోచన అత్యున్నతంగా ఉంటుందని అన్నారు., భవిష్యత్తులో మంచి ఆలోచనతో ఉత్తమ కవులుగా మారి, సమాజాన్ని మార్చే కవితలు రాయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం మరియు వక్తలు పేర్కొన్నారు. అదేవిధంగా ఇట్టి కార్యక్రమానికి మరియు పుస్తక ముద్రణకు 1975-76 లో ఇదే పాఠశాలలో 10వ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు పాల్గొని, ఆర్థిక సహాయ సహకారం అందించారు. పుస్తకావిష్కరణకు తోడ్పడటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్‌బీఎస్)కు అర్హులైన కుటుంబాలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడించారు. పీఎల్ కుటుంబాల్లో కుటుంబాన్ని పోషించే ప్రధాన వ్యక్తి 18 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సులో మరణించిన సందర్భంలో బాధిత కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం తరఫున రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేయబడుతుందని తెలిపారు. అర్హులైన వారు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం ద్వారా లేదా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఇతర ఆర్థిక సహాయం పొందకపోయిన పక్షంలో మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన కుటుంబాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు.



# కేటీఆర్ నాయత్వ ప్రతిభ మున్సిపల్ ఎన్నికల్లో తేటతెల్లమైందాన్న ప్రవీణ్ జెకె టోనీ

**బ్రోకర్ల తో విష ప్రచారం మానుకోవాలి.**
**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జెకె టోనీ**

తంగళ్ళపల్లి , ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):




తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన కాంగ్రెస్ లీడర్లు. కుక్కను పెట్టి,చెప్పులను పెట్టి గెలిపించుకుంటానన్న అహంకార మాటలు అదే సిరిసిల్ల గల్లీలో తిరిగే వరకు తెచ్చాయాని ఏద్దేవా చేశారు. మున్సిపాల్ ఎన్నికల్లో కేటీఆర్ అట్టర్ ఫ్లాప్ అయ్యిండు అని అన్నారు. 116 మున్సిపాలిటీలకు 97 మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేశాం అని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి సిరిసిల్లకు చేసిందేమి ఏం లేదు,మరొక్కసారి కాంగ్రెస్ పార్టీపై విషపు రాతలు రాపిస్తే చూస్తూ ఊరుకోనే ప్రశక్తే లేదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,లింగాల భూపతి,కటకం రాజశేఖర్,బైరినేని రాము,సత్తు శ్రీనివాస్ రెడ్డి,మునిగల రాజు,మండేపల్లి సర్పంచ్ గదగోని సాగర్,తిరుపతి రెడ్డి,పొన్నాల పరుశురాం,అరెపల్లి బాలు,ఎగుర్ల ప్రశాంత్,బండి పరుశురాం,ఉపసర్పంచ్ బాను,ఎల్ల తిరుపతి,బాలసాని శ్రీనివాస్ గౌడ్,గనది కిషన్,పయ్యావుల శ్రీనివాస్,చిలుక శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# బక్కూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం ఆదర్శంగా నిలిచిన యువ రైతు అడువాలా రమేష్

భీమారం, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):

మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామానికి చెందిన రాజంకు శస్త్రచికిత్స సమయంలో రక్తం అవసరమని వైద్యులు సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్‌ను సంప్రదించారు. చైర్మన్ నరేష్ సూచన మేరకు భీమారం మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన యువ రైతు అడువాలా రమేష్ ముందుకు వచ్చి రక్తదానం చేసి మానవతా సేవకు నిదర్శనంగా నిలిచాడు. సమయానికి రక్తం అందడంతో రాజం ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.ఈ సందర్భంగా రక్తదానం చేసిన రమేష్‌ను ఫౌండేషన్ చైర్మన్ నరేష్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మరియు ఆసుపత్రి సిబ్బంది అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు.

# కరెంట్ స్థంభంలు వీధిదీపాలు ఏర్పాటు



వేములవాడ, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :

వేములవాడ, అర్బన్, మండలము లోని ఆర్ అండ్ ఆర్ కాలనీ, చీర్ల వంచ గ్రామ సర్పంచ్, కొలుగురి. కిరణ్మయి, మధు, మరియు పాలకవర్గం, గురువారంరోజున, అగ్రహారం, మెయిన్,రోడ్,వెంబడి ,చీర్లవంచ, గ్రామంలో గాంధీవరకు, రాత్రిపూట, రహదారివెంట చీకటిఉంది అని,ప్రజలుకు, చీకట్లోఇబ్బందిగా ఉందని, కరెంట్, స్థంభలు 3రోజులుగా, సర్పంచ్, మరియు, పాలకవర్గం, దగ్గరఉండి, శ్రమించి, స్థంభలువేయడం జరిగింది. వాటికి దీపాలుపెట్టడంజరిగిందిఅనిఅన్నారు.

# వేములవాడ మునిసిపల్ సిబ్బంది నిర్లక్ష్యం.. పర్యవేక్షణ కరువు

వేములవాడ, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :



వేములవాడపట్టణం, భగవంతరావునగర్, అర్బన్, కాలనీలో గురువారం, రోజున, ఉదయం, 9.30గంటలు సమయం అయిన వీధిదీపాలు వెలుగుచున్నాయి. కోరుట్లబస్టాండ్, నుండిఅర్బన్, కాలనీపోయేరోడ్, లోఖర్చ్, ఏరియాలో మోరిప్రక్కన మొక్కలు పెరిగినా వాటిని తొలిగించడంలేదు. వేములవాడ లోఉన్న వీధి కుక్కలుకు చర్మ వ్యాధులుతో పట్టణంలో తిరుగుచున్నాయి.. పర్యవేక్షణలోపం వల్ల,సిబ్బంది పనిచేయడంలేదు. అధికారులు పట్టించుకోవల్సింది గా ప్రజలు కోరుచున్నారు.

# హామీలు వెంటనే అమలు చేయాలి

### బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీనివాసరావు డిమాండ్

**ముస్తాబాద్, ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి ):**



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రైతులకు ఇప్పటివరకు రైతుబంధు సక్రమంగా జమ కాలేదని, పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు కాలేదని ఆయన పేర్కొన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు ఆ హామీ నెరవేరలేదని, పింఛన్లు రూ.4000లకు పెంచుతామని చెప్పినా అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు కూడా పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం బాధాకరమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో రాష్ట్రంలోని భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా రైతులు, మహిళలు, పింఛన్ దారుల పట్ల బాధ్యతగా వ్యవహరించి పెండింగ్ హామీలన్నీ వెంటనే అమలు చేయాలని శ్రీనివాసరావు గట్టిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



# చిన్నన్న, పెద్దన్న ఆలయంలో విగ్రహ ప్రతిష్ట

**కోనరావుపేట, , ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**

కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి గ్రామంలో అత్యంత పురాతన దేవాలయం అయిన చిన్నన్న, పెద్దన్న ఆలయంలో శ్రీ మల్లీఖార్జున, వీరభద్ర స్వామి, నల్ల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాన, కల్యాణమహోత్సవాలను ఆలయ కమిటీ, గ్రామపంచాయతీ అధ్వర్యంలో అత్యంత వైభంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్వామివారి విగ్రహాలను వేదాపండితుల మంత్రోచ్చరణాలతో పాటు ఒగ్గు పూజారుల ఆటపాటలతో పూజలు చేసి హోమం నిర్వహించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ఆరె కుల యూత్ సభ్యులు అన్నదానం కార్యక్రమాన్ని చేయగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇక్కడ సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ తక్కళ్ల ఎల్లారెడ్డి, ఆదర్శ సోసైటీ చైర్మన్ ముత్యాల కిషన్‌రెడ్డి, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, కార్యదర్శి ముదాం సతీష్, మాజీ సర్పంచ్ కొక్కుల భారత, పన్నాల విజయ, మాజీ ఉపసర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

### 100 ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కు ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**

ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా అధిక దిగుబడితో పాటు దీర్ఘకాలంపాటు అధిక ఆదాయాన్ని పొందవచ్చని, పంట సాగుకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ఆయిల్ పామ్ సాగు, ఫెర్టిలైజర్ యాప్, వ్యవసాయ యాంత్రీకీకరణ, రైతుల వివరాల నమోదు, క్రాప్ బుకింగ్ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. జిల్లాలో క్రాప్ బుకింగ్ కోసం ఏఈఓలకు సహాయం అందించేందుకు 165 మంది వాలంటీర్లను నియమిం చామని కలెక్టర్ దృష్టికి జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. క్రాప్ బుకింగ్ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.ఫార్మర్స్ రిజిస్ట్రీ కింద జిల్లాలోని అందరు రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. చనిపోయిన, డబుల్ ఎంట్రీ వివరాలు జాబితాలో లేకుండా పకడ్బందిగా చేయాలని స్పష్టం చేశారు. ఏవోలు, ఏఈవోలు సంయుక్తంగా ఈ ప్రక్రియను రెండు వారాల్లో పూర్తి చేయాలని సూచించారు. వ్యవసాయ యాంత్రీకీకరణ కింద జిల్లాకు మంజూరు అయిన పరికరాలకు రైతులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఫెర్టిలైజర్ యాప్ వినియోగం, రైతులకు అందుతున్న సేవలపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్ష చేశారు. ప్రతి ఎరువుల షాప్, పీఏసీఎస్, ప్రైవేట్ షాప్స్ వద్ద హెల్ప్ డెస్క్, సహాయకులు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.

ఆయిల్ పామ్ సాగు పెంచాలి

జిల్లాలోని రైతులకు ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి, లాభాలు తదితర అంశాలు వివరించి సాగు విస్తీర్ణం పెంచేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. త్వరలో 100 ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులను వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు నేరుగా కలిసి మాట్లాడాలని, వారిని క్షేత్ర స్థాయి పర్యటనకు తీసుకువెళ్లాలని ఆదేశించారు. ప్రతి ఏవో, ఏఈవో 10 ఎకరాల చొప్పున ఆయిల్ పామ్ సాగు కు డీడీలు రైతులు చెల్లించేలా చూడాలని సూచించారు. రైతు వేదికల్లో కనీస వసతులు కల్పించాలని జడ్పీ సీఈవో వినోద్ కుమార్ ను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు తదితరులు ఉన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుల్తానాబాద్ వైస్ చైర్మన్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**



సుల్తానాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం సహకారం అందించాలని వైస్ చైర్మన్ శ్రీమతి అంతటి పుష్పలత కోరారు. గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అడిషనల్ కలెక్టర్ వేణు ను ఆమె మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పట్టణంలోని మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, రహదారుల మ-రమ్మతులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం తదితర అంశాలపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కొత్త అభివృద్ధి ప్రతిపాదనలకు అనుమతులు మంజూరు చేయాలని వైస్ చైర్మన్ కోరారు. పట్టణాభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు సమాచారం. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించినట్లు తెలిసింది. అనంతరం వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా కలెక్టర్ కోయి శ్రీ హర్ష అంతటి పుష్పలతను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**శంకరపట్నం, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జి వెంకట్ కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ఆధార్ గుర్తింపు కార్డు లాగా రైతులకు విశిష్ట గుర్తింపు ఇచ్చేందుకు ప్రత్యేకంగా ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో రైతుల వివరాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లో, రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందని రైతులు తప్పనిసరి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని, కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్ మరియు ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి కి ఇట్టి రిజిస్ట్రేషన్ తప్పనిసరి, ప్రతీ రైతు సంబంధిత ఏ ఈ ఓ ద్వారా గానీ, దగ్గరలో ఉన్న మీ సేవా ద్వారా గానీ ఓ టీ పీ ద్వారా ఈ ప్రక్రియ ని పూర్తి చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలని, లేని యెడల పీఎం కిసాన్ తదుపరి విడత లబ్ధి పొందలేకపోవడంతో పాటు, రైతులు ఇతర సంక్షేమ పథకాలను కూడా కోల్పోవడం జరుగుతుందని సూచించారు. రైతులు ఆయా గ్రామాల్లోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఏ ఓ వెంకట్ కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకం

### 200 మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు
### రోడ్డు భద్రత నియమాలు పాటించాలి
### కమిషనర్ గౌస్ అలం





**జమ్మికుంట, ఫిబ్రవరి26( ప్రజాజ్యోతి ):**

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని గౌస్ అలాం పిలుపునిచ్చారు. జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్ లో హుజురాబాద్ డివిజన్ పరిధిలో డ్రైవర్లకు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా కమిషనర్ గౌస్ అలం హాజరయ్యారు. ఈ శిబిరానికి సుమారు 200 మంది డ్రైవర్లు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా కళ్లజోడులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ గౌస్ అలాం, హుజురాబాద్ ఏసీపీ మాధవి మాట్లాడుతూ, వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు. అతివేగం అనర్థాలకు దారితీస్తుందని, ప్రయాణ సమయంలో రోడ్డు భద్రత నియమాలు ఖచ్చితంగా పాటించాలని కోరారు. డ్రైవర్‌పై కుటుంబ సభ్యులు, ప్రయాణికుల భద్రత ఆధారపడి ఉంటుందని, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సైలు నాగరాజు, సతీష్, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, పోలీసు సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

# 103 కిలోల బరువున్న మహిళకు విజయవంతమైన శస్త్రచికిత్స

### పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల ప్రతిభకు ప్రశంసలు



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**

తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్న 103 కిలోల బరువున్న మహిళకు పెద్దపల్లి మాతాశిశు ఆసుపత్రిలో వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. ముత్తారం మండలానికి చెందిన 45 ఏళ్ల మహిళ తీవ్రమైన కడుపు నొప్పి, అధిక రక్తస్రావంతో బాధపడుతూ స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదించగా విషయం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు తెలియజేశారు. మంత్రి సూచనల మేరకు రోగిని పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీధర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మాతాశిశు ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య పరీక్షల అనంతరం గర్భకోశ సంబంధిత సమస్య ఉన్నట్లు గుర్తించిన వైద్యులు శస్త్రచికిత్స అవసరమని నిర్ణయించారు. రోగి 103 కిలోల బరువు కలిగి ఉండటంతో ఆపరేషన్ అత్యంత క్లిష్టంగా మారినప్పటికీ, అనుభవజ్ఞులైన వైద్యుడు డా. బి. శ్రీనివాస్‌ను హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా పిలిపించి విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. తరచూ హైరిస్క్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్న వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# సీ మహిళా కౌన్సిలర్‌ను అవమానించడాన్ని ఖండించాలి

### బోయినిపేట ప్రజలే నిజానిజాలు తేలుస్తారు
### పోతరవేని శ్రీలతక్రాంతి



**మంథని, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**

మంథని మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎవరికీ మతి భ్రమించిందో బోయినిపేట ప్రజలే గమనిస్తున్నారని బోయినిపేట 6వ వార్డు కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి అన్నారు. గురువారం బోయినిపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన బీసీ మహిళా ప్రజాప్రతినిధిని అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళా కౌన్సిలర్‌ను గౌరవించలేని సంస్కారహీనులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు పేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో అధికారులను సంప్రదించి, లబ్ధిదారుల సమక్షంలో మేస్త్రిని పిలిపించి పనులపై చర్చించినట్లు తెలిపారు. అయితే కొందరు రాజకీయ నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ మేస్త్రిని బెదిరించడంతో పనులు నిలిచిపోయాయని, దీంతో పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. పేదల ప్రయోజనాలను దెబ్బతీసే రాజకీయాలను సహించబోమని హెచ్చరించిన ఆమె, బోయినిపేట ప్రజలకు సరైన తీర్పు చెప్పే విజ్ఞత ఉందన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు ఇలాంటి ఘటనలపై దృష్టి సారించి, ప్రజాప్రతినిధులను అవమానించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ అధ్యక్షుడు క్రాంతి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# అభిరామ్‌ను సన్మానించిన జయహో జనతా జవాన్ ఫౌండేషన్ (రిటైర్డ్ ఆర్మీ)

**కరీంనగర్ టౌన్ , ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**

మన కరీంనగర్ ముద్దుబిడ్డ రిపబ్లిక్ డే క్యాంప్ () కి ఎంపికైన అక్కినపెల్లి అభిరామును జయహో జనతా జవాన్ ఫౌండేషన్ వారు జ్ఞాపిక అందించి సన్మాన చేయడం జరిగింది . ఈ సందర్భంగాజయహో జవాన్ ఫౌండేషన్ అధ్యక్షులు అమనగంటి విక్రమ్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి అభిరామ్ దేశభక్తి ,క్రమశిక్షణ, అంకిత భావం,నిరంతర శ్రమకు నిదర్శనమని రాష్ట్రపతి, ప్రధానమంత్రి ,సమక్షంలో రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనడం మన జిల్లాకే కాక రాష్ట్రానికే గర్వకారణం అని అన్నారు ముందు ముందు ఇంకా ఎన్నో సాధించాలని పెద్దయ్యాక దేశానికి సంబంధించిన మంచి ఆఫీసర్ గా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జయహో జనత జవాన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్మీ అమనగంటి విక్రమ్, ఉప అధ్యక్షులు మారెళ్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మరిమడ్ల మల్లేశం గౌరవ అధ్యక్షులు అడ్డగుంట మల్లయ్య సభ్యులు శ్రీపతి పాల్గొన్నారు.




# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో 23 మంది ఎంపిక

**గంభీరావుపేట, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల కెరీర్ గైడ్ అండ్ సెల్ ఆధ్వర్యంలో గురువారం రోజున నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 23 మంది విద్యార్థులు ఎంపికైనట్టు కళాశాల కెరీర్ గైడ్ అండ్ సెల్ కన్వీనర్ శ్రవణ్ కుమార్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ విజయలక్ష్మిలు తెలిపారు ఈ కార్యక్రమము ను ఉద్దేశించి ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ, వి ఎల్ ఆర్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, ఆధ్వర్యంలో అరబిందో ఫార్మా,హానర్ ల్యాబ్, శోధన ల్యాబ్ కు ఇంటర్వ్యూ లు నిర్వహించి ఎంపిక చేసుకున్నట్టు తెలిపారు. ఇంటర్వ్యూలకు 45 మంది విద్యార్థులు హాజరు కాగా 23 మంది విద్యార్థులను సెలెక్ట్ చేసినట్టు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ప్రవీణ్ రెడ్డి, శరత్ బాబు, ప్రశాంత్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ వై. ఆంజనేయులు, ధర్మపురి, వాణి, డాక్టర్ ఆదివిష్ణు, డాక్టర్ కే వి బిక్షమయ్య, శ్రీనివాస్, మనోహర్, సుచరణ్, కృష్ణ ప్రసాద్ భార్గవి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







# పాప కుటుంబానికి న్యాయం జరగాలంటే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి

## హత్య కేసు నమోదు చేయాలి....

ఎల్లారెడ్డిపేట , ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):

ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్య పోరాట సమితి సలహాదారు న్యాయవాదిపశుల కృష్ణ మాట్లాడుతూ భారతదేశం నికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న సామాన్యులపై దాడులు జరుగుతున్నాయ ని ఎల్లారెడ్డిపేట ఐక్య పోరాట సమితి ఈరోజు మండల కేంద్రంలో ధర్నా



నిర్వహించారు. నాగర్ కర్నూల్ లో జరిగిన సంఘటన పాప హత్యకు కారణమైన ఎనిమిది మందిపై కేసు నమోదు చేయాలని కానీ కేవలం ముగ్గురు మాత్రం అరెస్ట్ చేసి పోలీసులని చేతులు దులుపుకున్నారని హత్య కేసు నమోదు చేయాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి తొందరగా బాధితులకు న్యాయం జరగాలని ధర్నాలో పాల్గొన్న పలువురు నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్ మాదిగ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణా హరి బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కంచర్ల రాజు రజక సంఘం అధ్యక్షుడు కంచర్ల నర్సింలు, బండారి బాల్రెడ్డి ,కదిరి భాస్కర్ గౌడ్, లింగాల సందీప్, ప్రవీణ్ ,మానుకోట నాగరాజు ,జీడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పోస్టల్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోగలరు

తంగళ్ళపల్లి , , ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):

భారత ప్రభుత్వం తపాలా శాఖ నిర్వహిస్తున్న పోస్టల్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోగలరని గ్రామీణ డాక్ సేవక్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా రెగ్యులర్ సేవింగ్ ఖాతా,సేవింగ్స్ బ్యాంకు ప్రీమియం ఖాతా,గ్రామీణ తపాలా జీవిత బీమా,సుకన్య సమృద్ధి ఖాతా,యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాధగోని సాగర్,అమరగొండ ప్రభుదాస్,మూర్తి మైపాల్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు చదవాలి ఏకాగ్రతతో రాయాలి

### కలెక్టర్ గరీమా అగర్వాల్.....

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పి ఎం శ్రీ పాఠశాలలో గురువారం రోజున ప్రభుత్వం నిర్వహిస్తున్న అదనపు గదులు సైన్స్ లాబ్ నిర్మాణం పనులు వేగంగా నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆదేశించారు .పిఎం శ్రీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులను పరీక్షించి ప్రశ్నల ద్వారా విద్యార్థుల నైపుణ్యాన్ని పరీక్షించారు. ఏకాగ్రతతో చదివి మంచిగా పరీక్షలు రాయాలని మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు దశాదిశా నిర్దేశం చేశారు .అనంతరం ఉపాధ్యాయుల వివరాల అడిగి తెలుసుకున్నారు.

# అవినీతిపై ఉక్కుపాదం ...అభివృద్ధికి వేగం

### మంథనిలో పారదర్శక పాలనకు శ్రీకారం
### జర్నలిస్టులే మా బలం మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ ముసుకుల మహేందర్ రెడ్డి

మంథని, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :




మంథని మున్సిపాలిటీలో అవినీతి రహిత, పారదర్శక పాలనను అమలు చేస్తూ పట్టణ అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తామని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి ప్రస్థానంలో జర్నలిస్టుల సహకారం కీలకమని పేర్కొన్నారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు జర్నలిస్టులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తి జర్నలిస్టులదేనని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా పాత్ర అమూల్యమన్నారు. పట్టణంలో ఉన్న సమస్యలను నిర్భయంగా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా జర్నలిస్టులు సహకరించాలని కోరారు. మీడియా సహకారంతో మంథనిని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం జర్నలిస్టులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్, ఉపాధ్యక్షులు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, కోశాధికారి తగరం రాజు, సీనియర్ జర్నలిస్టులు కొమురోజు మారుతి, కొమురోజు చంద్రమోహన్, అంకరి ప్రకాష్, కంది కృష్ణారెడ్డి, ఆర్ల బాపు, పెండ్యాల రాంకుమార్, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, ఒజ్జల శ్రీనివాస్, లింగాల సురేష్, దొరగొర్ల రవీందర్, కేసారపు రవి, బండారి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కూచిరాజుపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

### వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
### అర్హులైన ప్రతి పేదోడికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మంథని, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :



అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంథని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆశీస్సులు, మార్గదర్శకత్వంతో మంథని నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల కొనసాగింపులో భాగంగా మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు కూచిరాజుపల్లిలో కామణి భాగ్య కొమురయ్య దంపతులకు మంజూరైన ఇందిరమ్మ సొంత ఇంటి నిర్మాణానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదోడికి సొంత ఇల్లు అనే కలను నిజం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి సత్తయ్య, కామణి రమేష్, మిట్టపల్లి కిషోర్, మాదేశి పద్మ, అంబటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో కులవివక్షకు మూలం కాంగ్రెస్

**పసిపాప హత్యపై పాలకుల మౌనం సిగ్గుచేటు : మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**ప్రపంచాన్ని చూడకముందే రెండు నెలల పసిపాప ప్రాణం తీసిన కుల ద్వేషం**

**కమలహాసన్‌ను మించేలా నటిస్తున్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్**

**మేధావులు, పాలకులు ఎందుకు స్పందించడం లేదు?**

**బాధ్యులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి**



మంథని, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :

దేశంలో కులాలను సృష్టించింది కాంగ్రెస్ పార్టీనేనని, అదే పార్టీ నేడు కులవివక్షను రెచ్చగొడుతూ పసిపాపల ప్రాణాలు తీస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఘాటుగా విమర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న దేవాలయానికి దర్శనానికి వెళ్లిన చాకలి కులానికి చెందిన కుటుంబంపై కులద్వేషంతో దాడి చేసి రెండు నెలల పసిగుడ్డును పొట్టన పెట్టుకున్న దారుణ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ గురువారం మంథని పట్టణంలో జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఆర్టీఓ కార్యాలయం వరకు మౌన ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ... గణేష్‌మౌనిక దంపతుల కుమార్తె బేబీ మౌనిక ప్రపంచాన్ని చూడకముందే కులవివక్ష బలయ్యిందన్నారు. ఈ దారుణం మనం ఏ యుగంలో జీవిస్తున్నామో అర్థం కావడం లేదని, ఇంకా అనాగరికతలోనే ఉన్నామా అనే సందేహం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ తన అసలు స్వరూపాన్ని చూపిస్తుందని, కులాల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టి సమాజాన్ని చీల్చే కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. 1991 చుండూరులో దళితుల ఊచకోత నుంచి నేటి కుమ్మెర ఘటన వరకూ కాంగ్రెస్ పాలనలోనే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయన్నారు. నల్గొండ జిల్లాలో జరిగిన లాకప్ డెత్ ఘటనను ప్రస్తావిస్తూ, ఓసీ అధికారులను కాపాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అధికారులను బలిపశువులు చేస్తున్నారని మండిపడ్డారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వర్గవివక్ష పాలనకు నిదర్శనమన్నారు. మంథనిలో స్థానిక ఎమ్మెల్యే ప్రతి మృతిపై కమలహాసన్‌ను మించిన నటన చేస్తూ, అసలు బాధిత కుటుంబాలకు న్యాయం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. గత 24 నెలల్లో మంథని ప్రాంతంలో 48 మంది మరణిస్తే ఒక్క కుటుంబానికీ సరైన పరిహారం అందలేదని ఆరోపించారు. పోలీసులు ఆధారాలను మాయం చేసేలా వ్యవహరిస్తూ, రక్తపు ఆనవాళ్లు కూడా లేకుండా శవాలను కడిగి మార్చురీలకు తరలిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర సీఎం, హోంమంత్రి రేవంత్‌రెడ్డి ఈ దారుణ ఘటనపై నోరు మెదపకపోవడం బాధాకరమని అన్నారు. ప్రత్యక్షంగా నిందితులైన ఎనిమిది మందిని అరెస్ట్ చేయకుండా కాపాడటం, బాధితులపైనే కేసులు పెట్టించడం దుర్మార్గమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా మేధావులు, పాలకులు మౌనం వహించడం సిగ్గుచేటని, రెండు నెలల పసిపాప హత్యపై ఎందుకు స్పందించడం లేదని తీవ్రంగా ప్రశ్నించారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్నారని చెప్పుకుంటున్నా, కులాల పట్ల అవగాహన లేనట్లు నటించడం విడ్డూరమన్నారు. ఇలాంటి అమానుష ఘటనలపై వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పసిపాప మృతికి కారకులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి ఇదే మా డిమాండ్ అని పుట్ట మధూకర్ స్పష్టం చేశారు.

## ఆర్టీఐ రాష్ట్ర స్థాయి సెమినార్‌కు ఆరెల్లి మల్లేష్‌కు ఆహ్వానం

పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):



సమాచార హక్కు చట్టం ()పై నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సెమినార్‌కు పెద్దపల్లి జిల్లాకు చెందిన ఆర్టీఐ కార్యకర్త ఆరెల్లి మల్లేష్‌కు ఆహ్వానం అందింది. ఈ నెల 27, 28 తేదీలలో హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ అభివృద్ధి వనరుల సంస్థ (ఎంసీఆర్ హెచ్ ఆర్ డి)లో ఈ సెమినార్ నిర్వహించనున్నారు. యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ ప్రతినిధిగా ఆరెల్లి మల్లేష్ ఈ రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమాచార హక్కు చట్టం బలోపేతం, ప్రజల్లో అవగాహన పెంపు, పారదర్శక పాలన సాధనపై ఈ సమావేశంలో విస్తృత చర్చలు జరగనున్నాయి. రాష్ట్ర స్థాయి సెమినార్‌కు జిల్లా నుంచి ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొంటూ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు ఆరెల్లి మల్లేష్‌ను అభినందించారు.




## విద్యార్థులకు క్రీడా సౌకర్యాలు కల్పిస్తాం

**ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్**

**మంథని జెఎన్టీయూలో బి-జోన్ క్రికెట్ పోటీలు ప్రారంభం**

**సెమీస్‌లోకి మంథని జట్టు**

రామగిరి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :

మంథని జెఎన్టియు కళాశాలలో విద్యార్థులకు అవసరమైన క్రీడా సౌకర్యాలు పూర్తిగా కల్పిస్తామని ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ తెలిపారు. కళాశాల ప్రాంగణంలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో బి–జోన్ స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో రాణించడం సంతోషకరమని, ఐదున్నరేళ్ల తర్వాత యూనివర్సిటీలో స్పోర్ట్స్ కౌన్సిల్ ఏర్పడి క్రీడా సదుపాయాల అభివృద్ధికి అధికారులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మొదటి రోజు జరిగిన మ్యాచ్‌లలో మంథని జట్టు అద్భుతంగా ప్రదర్శన చేసి రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించి సెమీఫైనల్‌కు అర్హత పొందింది. వాగ్దేవిపై 14 పరుగులు, జయముఖిపై భారీ స్కోర్ తేడాతో గెలిచింది. ఆటగాళ్లలో సురేష్, హర్ష, అభినయ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకున్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి చినాల సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి. సునీల్‌కుమార్, ఎంపైర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఆహారపు అలవాట్లను మార్చుకొని ఆరోగ్యంగా ఉండాలి

**సుధగోని మాధవి కృష్ణ గౌడ్ కార్పొరేటర్...**

**సంధ్య పోషక ఆహార కేంద్రం ప్రారంభం...**

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):

ఆహారపు అలవాట్లను మార్చుకొని ఆరోగ్యంగా ఉండాలని 19వ డివిజన్ కార్పొరేటర్ సుదుగోని మాధవి కృష్ణ గౌడ్ అన్నారు. గురువారం రేకుర్తిలోని కాలోజీ నగర్ ప్రాంతంలో చిరుత రామచంద్రం, గోలే రామస్వామి ఏర్పాటుచేసిన  సంధ్య పోషక ఆహార కేంద్రం ను, దుబ్బాసి సౌజన్య  రవీందర్ ,మాజీ కార్పొరేటర్ భూమా గౌడ్ తో సుధాగొని మాధవి కృష్ణ గౌడ్   కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కల్తీ ప్రపంచంలో ఉన్నామని దానివలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని , తినే ఆహారమే విషం గా మారుతుందని ఆహారపు అలవాట్లను మార్చుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాల హోమ్స్ ప్రెసిడెంట్ ఈ వెంకట రమణ రెడ్డి పోచమ్మవాడ ప్రెసిడెంట్ పెద్దపల్లి కిషన్, సంకటి శ్రీనివాస్ రెడ్డి , ఇ.కుమార్, కొండల్ రెడ్డి వెంకట్ రెడ్డి సిహెచ్ వెంకన్న చంద్రమౌళి రాజమౌళి నారాయణ జంపయ్య కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామగిరిలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పర్యటన

రామగిరి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లొంక కేసారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నారై నాయకుడు కాటం సాగర్ పటేల్ భావమర్ది సంతోష్–అనూషల వివాహం అనంతరం వారి నివాసంలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం లొంకకేసారం గ్రామంలో చెయ్యి విరిగిన ఎండీ జావిద్‌ను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అలాగే కల్వచర్ల గ్రామంలో ఇటీవలి కాలంలో మృతి చెందిన మల్యాల రాధమ్మ కుటుంబాన్ని, సెంటినరీ కాలనీలో మరణించిన విష్ణుభక్తుల శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**జమ్మికుంట, ఫిబ్రవరి26( ప్రజాజ్యోతి):**



జమ్మికుంట కృషివిజ్ఞాన కేంద్రం ప్రకృతివ్యవసాయం ప్రాజెక్టులో భాగంగా గురువారం కనగర్తి గ్రామంలో బీ ఆర్ సి రైతు గూడా కనకయ్య బీ ఆర్ సి వద్ద బీ ఆర్ సి ఇన్చార్జ్ మురళీధర్ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంలో వచ్చే.. మోగిపురుగు, పచ్చపురుగు, తాటిఆకుతెగుళ్లు, అగ్గితెగులు, పాముపొడ తెగుళ్లు, ఎలా నివారించుకోవాలో వారికి క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో నీమాస్త్రం, జీవామృతం, పుల్లటి మజ్జిగ వాటి ఉపయోగాలు, పనిచేసే విధానం పురుగుల పైన తెగుళ్లపైన పనిచేసే విధానం గురించి రైతులకు తెలిపారు. ప్రత్యక్షంగా అగ్నిఅస్త్రం తయారుచేసి రైతులకు చూపించారు.తక్కువ ఖర్చు తో.. పురుగులు, తెగుళ్లను ఎలా అరికట్టాలో చెప్పారు. భూమి ఆరోగ్యం , మానవాళి ఆరోగ్యం ఎలా కాపాడుకోవాలో వెల్లడించారు.కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలేటర్స్ ఆకేంద్ర, మమత, కిరణ్ సుమారుగా 30 మంది రైతులు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

# మేర కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి

**ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్**

**రామగుండం, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో మేర కులస్తులు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మేర సంఘం రాష్ట్ర నాయకుడు గూడూరు వైకుంఠం కోరారు. రామగుండం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 లక్షల మేర కులస్తులు జీవ-నోపాధి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రెడీమేడ్ దుస్తుల విస్తరణతో సంప్రదాయ కుట్టు వృత్తిపై ఆధారపడిన మేర టైలర్ల జీవన పరిస్థితులు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన మేర కులస్తులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టైలర్ వృత్తిపై ఆధారపడిన వారికి ఉచిత విద్యుత్ సరఫరా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేర సంఘం నాయకులు కాటారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం తొలి పరీక్ష

**98 శాతం విద్యార్థుల హాజరు**

**ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**

జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం తొలి పరీక్ష గురువారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పరీక్షలకు మొత్తం 4,815 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 4,731 మంది పరీక్షకు హాజరయ్యారని వెల్లడించారు. 74 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. మొత్తం మీద 98 శాతం హాజరు నమోదైనట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భూసారాంశ పరీక్ష

**శంకరపట్నం, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు భూ సారాంశాన్ని, భూమి నాణ్యత పరిమాణాన్ని క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి జి వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి వెంకట్ మాట్లాడారు. కేశవపట్నం లో మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భూ సారాంశంపై ,భూమి నాణ్యత పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి, భూమి యొక్క విలువలను తెలియజేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు భూమిపై భూమిలో పండించే పంటలపై



అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఏవో వెంకట వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, ఉపసర్పంచ్ ఆకు బత్తిని విజయకుమార్, భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ శాఖ అధికారులు మమత, అనూష ఏఈవోలు స్రవంతి ,రాజ్ కుమార్ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నా రూ




# ముందస్తు ప్రణాళికతో చదివితే విజయం బానిస అవుతుంది

**గురుకుల ప్రిన్సిపల్ ఎల్. స్వాతి**

**చొప్పదండి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):**

విద్యార్థులు ముందస్తు ప్రణాళికతో చదువుకుంటే విజయం బానిస అవుతుందని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల ప్రిన్సిపల్ ఎల్. స్వాతి అన్నారు. పట్టణంలోని గురుకులంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులు నిజజీవితంలో రాణించాలంటే సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థి దశకు చాలా కీలకమైనదని అన్నారు. ఏకాగ్రత ఉంటే లక్ష్య సాధన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. అనంతరం గురుకుల సిబ్బందిని సన్మానించారు .ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా ముస్తాబయి ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల సీనియర్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న, గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సంభోజి శేఖర్, ప్రధాన కార్యదర్శి జవ్వాజి దేవేందర్ ,ఉపాధ్యక్షులు సంభోజి సునీల్, కార్యవర్గ సభ్యులు పిట్ట భూమయ్య గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

# కొలనూరు అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్న ప్రసన్న

**కొనరావుపేట, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**

కొనరావుపేట మండలం కొలనూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అన్నం తినే ఈ పవిత్ర సందర్భాన్ని తల్లిదండ్రులు ఆనందంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ జలగం అరవింద్ రావు మాట్లాడుతూ ప్రతిరోజు గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రంలోని భోజనం చేయాలని అలాగే మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలను ప్రైమరీ పాఠశాలకు పంపించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బిట్ల బాబు మాజీ ఉపసర్పంచ్ మహేష్ అంగన్వాడి టీచర్ ఆయా పాల్గొన్నారు.





# ప్రజాజ్యోతి డైరీ ఆవిష్కరించిన సర్పంచ్ పొన్నాల సంపత్

**తిమ్మాపూర్ , ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలో గురువారం ప్రజా జ్యోతి డైరీని మహాత్మనగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పొన్నాల సంపత్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్తలు ఎప్పటికప్పుడు అందిస్తూ ప్రజా జ్యోతి పేపర్ ఆదర్శంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి వార్డు మెంబర్లు నేదునూరి గంగరాజం, గూడ కమలాకర్, ప్రజాజ్యోతి తిమ్మాపూర్ మండల రిపోర్టర్ కొంపెల్లి శాంతికుమార్, నిమ్మల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అదృశ్యం

**గంభీరావుపేట, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**



గంభీరావుపేట మండల కేంద్రంలోని బరిగేల గూడెం కు చెందిన చుక్క సంగీత 46 సంవత్సరాలు ఎస్సీ (మాదిగ)అను ఆమె నిన్న రాత్రి కుటుంబ సభ్యుల తో కలిసి భోజనం చేసి అందరూ పడుకున్నామని ఉదయం నిద్ర లేచి గురువారం రోజున ఉదయం నాలుగు గంటలకు నిద్ర లేచి చూచేసరికి తన భర్త అయినా చుక్క బాబు తన భార్య కనిపించడం లేదు అని, చుట్టుప్రక్కల ఎక్కడ వెతికిన ఆమె జాడ తెలియకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదును స్వీకరించి, ఫిర్యాది దారుని ఇంటికి వెళ్లి దరఖాస్తు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ ఎం.శ్రీనివాసులు తెలిపారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు మార్చి 25 వరకు దరఖాస్తులు

**జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం. రవీందర్**

పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కోసం అర్హత కలిగిన ప్రైవేట్ పాఠశాలలు మార్చి 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ సూచించారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడించారు. రెసిడెన్షియల్ మరియు నాన్–రెసిడెన్షియల్ పథకాల కింద విద్యార్థులకు ఉత్తమ విద్య అందించేందుకు పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

రెసిడెన్షియల్ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు ట్యూషన్ ఫీజు, హాస్టల్ వసతి, భోజనం, రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల కోసం ప్రతి విద్యార్థికి రూ.42 వేల వరకు ప్రభుత్వం చెల్లిస్తుందని పేర్కొన్నారు. నాన్–రెసిడెన్షియల్ పథకం కింద ట్యూషన్ ఫీజుతో పాటు దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల కోసం ప్రతి విద్యార్థికి రూ.28 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. దరఖాస్తు ఫారములు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, పెద్దపల్లి వద్ద పొందవచ్చని, పూర్తి చేసిన దరఖాస్తులను మార్చి 25లోగా కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ కోరారు.



## చొప్పదండి మున్సిపాలిటీలో ప్యూరిఫైడ్ వాటర్

చొప్పదండి , ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి):

చొప్పదండి మున్సిపాలిటీలో ప్యూరిఫైడ్ వాటర్ 5 రూపాయలకే 20 లీటర్ల క్యాన్ అందుబాటులో ఉందని, ప్రజలు వినియోగించుకోవాలని చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాటర్ ప్లాంట్ కు ఊరిలోని మంచినీళ్ల బావి నుండి నీటిని తీసుకొని శుద్ధి చేసి ప్యూరిఫైడ్ వాటర్ అందిస్తున్నట్లు తెలిపారు. 5 రూపాయలు కాయిన్ బాక్స్ లో వేసి వాటర్ పొందాలని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ మానస గంగయ్య గౌడ్, చిల్ల అర్చన శ్రవణ్ కుమార్, పిట్టల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ

**జిల్లా అధికారి ఎం.రవీందర్.**

కాల్వ శ్రీరాంపూర్ , ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):

కార్వ శ్రీరాంపూర్ మండలం కేంద్రంలోని. ఎస్సీ బాలుర వసతి గృహాన్ని .జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి. అధికారి .ఎం .శ్రీనివాస్. గురువారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు.గదులను స్టోర్ రూమును పరిశీలించి. సంతృప్తి వ్యక్తం చేశారు.పదో తరగతి .విద్యార్థులు కాష్టించి చదివి .అధిక మార్కులు. సంపాదిస్తే. కార్పొరేట్ కాలేజీల్లో సీట్లు వస్తాయని. విద్యార్థులకు సూచించారు. ఈయన వెంట. వార్డెన్. సత్యనారాయణ.వసతి గృహ సిబ్బంది. శ్రీనివాస్ .ఆర్ రమేష్. జీ రమేష్ .తదితరులు ఉన్నారు.



# ఓట్లు, సీట్లే ముఖ్యం కాదు..

# ప్రజా సమస్యలపై పోరాటాలే మా లక్ష్యం

**మతోన్మాదాన్ని ఎదిరిస్తాం, బిజెపిని నిలువరిస్తాం**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**




కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):

ప్రస్తుత ఎన్నికల్లో డబ్బు,మద్యం, ఏరులై పారుతుందని, కార్పొరేట్ శక్తులు వ్యాపారులు ఎన్నికల్లో పాల్గొని ధన ప్రభవాన్ని చూపెడుతూ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రైతు వ్యతిరేక చట్టాలు చేసిందని, జై కిసాన్ అంటూనే 1200 మంది రైతులను నిర్దాక్షిణ్యంగా చంపారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా లేబర్ కోడులను మార్చి కొత్తగా నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చారని, వామపక్షాలు పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రామ్ జీ పేరుతో ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. అర్బన్ నక్సలైట్లను, మావోయిస్టులను చంపుతామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు గుండాయిజం చేస్తున్నారని అన్నారు. ఎవరైనా తప్పు చేస్తే శిక్షించడానికి కోర్టులు ఉన్నాయని అలాకాకుండా అర్బన్ నక్సలైట్లను చంపేస్తామని అనడానికి అతను ఎవరని ప్రశ్నించారు. జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులు రాజకీయ పార్టీ పెడితే స్వాగతిస్తామని, ఆ రాజకీయ పార్టీ వర్గ దోపిడీకి అసమానతలకు, వ్యతిరేకంగా కార్మికులు కష్టజీవులు ప్రజల పక్షాన పోరాడితే కలిసి పని చేయడానికి అభ్యంతరం లేదని అన్నారు. రాష్ట్రంలో నగర్ కర్నూల్ జిల్లాలో కుల రక్కసి కోరల్లో పసిపాప బలైందని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బాధ్యులను కఠినంగా శిక్షించి ,బాధితులకు సరైన న్యాయం చేయాలని, రాష్ట్రంలో కుల దురంకార హత్యలు అరికట్టాలని అన్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ బిజెపికి మేయర్ పదవి ఇస్తే డంపింగ్ యార్డ్ ను తరలిస్తామని ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు దండుకోవడం చూస్తుంటే గత తొమ్మిది సంవత్సరాలుగా కరీంనగర్ ఎంపీగా ఉండి డంపింగ్ యార్డ్ ను ఎందుకు తరలించలేదని ప్రశ్నించారు. కేవలం ఓట్ల కోసం కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయపదం గడుపుకుంటున్నారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, ఎస్ రమ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గీట్ల ముకుందరెడ్డి, గుడి కందుల సత్యం, జి.బీమా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా నిర్వహణ

ముస్తాబాద్, ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి ):

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండలం పరిధిలో ఉన్న గన్నేవారిపల్లె గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మించిన గృహం గృహప్రవేశ కార్యక్రమం ఈరోజు ఘనంగా జరిగింది.

గన్నేవారిపల్లె నిమ్మల వారి పల్లెలో నిమ్మల లక్ష్మి ప్రభాకర్ కొత్త ఇంటి గృహప్రవేశానికి గ్రామ సర్పంచ్ రేసు రఘు, హౌసింగ్ విభాగం అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీ నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కోదాటి రాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే ఆంజనేయులు, వార్డు సభ్యులు జంగం దేవేందర్, రమావత్ చందు, రమావత్ రజిత, శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, పేదలకు గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇలాంటి పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలు సొంతింటి కలను నెరవేర్చుకుంటున్నారని పేర్కొన్నారు. గ్రామస్థులు కూడా కొత్త ఇంటి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.





## వేములవాడ 20వార్డ్ లో బోర్ వెల్, నుండి నీటి సరపర

వేములవాడ, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):

వేములవాడ పట్టణంలో, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు, ప్రతాప. రామక్రిష్ణ, 20వ వార్డ్ కౌన్సిలర్, కుమ్మరి. శంకర్,ఆధ్వర్యంలో,కరీంనగర్,పార్లమెంట్,సభ్యులు,కేంద్రమంత్రి,బండి.సంజయ్,నిధులునుండి,ఎన్నికలు,ముందు,బోర్వెల్,వేశారు. 20వవార్డ్,ప్రజలునీటిసమస్యతీర్చుటకొరకు,గురువారం రోజున ముదిరాజ్వీధి,మటన్ మార్కెట్, ప్రాంత ప్రజలకు నీరు సరఫరాకొరకు,బోర్వెల్కు కనక్షన్, ఇచ్చినీటిపైపు, లైన్, ప్రారభించారు.

# శిరిడి సాయిబాబా మందిరంలో అన్నప్రసాద కార్యక్రమం

## అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**రామగుండం, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**

రామగుండం రైల్వే స్టేషన్ ప్రాంతంలోని శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో గురువారం నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి నెల ఆఖరి గురువారం నిర్వహించే సంప్రదాయం మేరకు ఈ అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు, దాతల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతలుగా బోగే కమలమల్లేష్, బోగే కృష్ణవేణిలింగమూర్తి దంపతులు వ్యవహరించగా, అర్ముల్ల కావ్యశ్రీలక్ష్మీనారాయణ, రంజిత్ కుమార్ తదితరులు సహకారం అందించారు. భక్తులు "ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి" నామస్మరణతో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం భక్తి భావంతో సాగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ శిరిడి సాయిబాబా మందిరం కమిటీ చైర్మన్ కన్నూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.



# చొప్పదండి భవిత సెంటర్ విద్యార్థి ప్రతిభ

**చొప్పదండి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):**

హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలో చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ ( బాలురు) భవిత సెంటర్ విద్యార్థి ఏ.ఆదిత్య( 8వ తరగతి) చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మెడల్ సాధించాడని భవిత సెంటర్ ఐ ఈ ఆర్ పి లు పి. శ్రీనివాస్, డి.పద్మలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి ఆదిత్యకు మెడల్, సర్టిఫికెట్ ప్రధానం చేశారు. దివ్యాంగ విద్యార్థులకు క్రీడ లలో పాల్గొనే సామర్థ్యం ఉన్నదని, అందుకే తమ పాఠశాల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పాల్గొనే విధంగా చూస్తున్నామని తెలిపారు.రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొని మెడల్ సాధించిన ఆదిత్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, మండల విద్యాధికారి పి. మోహన్,ఫిజికల్ డైరెక్టర్ కే. కృష్ణ ,పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు అభినందించారు.



# వివాహ వేడుకల్లో సందడి చేసిన మంథని మీడియా డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు

**మంథని, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :**

మంథని ముత్తారం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అక్కల నిర్మల నారాయణ దంపతుల కుమారుడు విక్రమ్ వివాహం క్యాతనపల్లి మునిసిపల్ పరిధిలోని అమ్మ గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు మంథని మీడియా డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు భారీగా హాజరై, నూతన వధూవరులు విక్రమ్‌రమ్యలను ఆశీర్వదించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మీడియా డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొదారి మల్లేష్ యాదవ్, మంథని మండల కన్వీనర్ మహావాది సతీష్ కుమార్, ముత్తారం సాక్షి రిపోర్టర్ కుమార్, ముత్తారం సూర్య రిపోర్టర్ తిరుపతి యాదవ్, ఇంద్రప్రభ రిపోర్టర్ రవీందర్‌తో పాటు పలువురు క్లబ్ సభ్యులు పాల్గొని, వేడుకలను మరింత వైభవంగా తీర్చిదిద్దారు.



# ఎమ్మెల్యే చొరవతో మంచినీటి బోరు ఏర్పాటు

**కొడిమ్యాల, ఫిబ్రవరి 26,(ప్రజాజ్యోతి):**

మండలం కొండాపూర్ గ్రామంలోని ఒడ్డర కాలనీలో తాగునీటి సమస్య ఉందని ఇటీవల సర్పంచ్ సామంతుల గంగవ్వ,ఉపసర్పంచ్ గుండు రాజ్ కుమార్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతిపత్రం ఇవ్వగా బోరింగ్ మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం బోరింగ్ పనులు చేపట్టారు. బోరింగ్ ఏర్పాటు ద్వారా కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.




# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి

**ఓదెల/పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**

పేద కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు తెలిపారు. ఓదెల మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు రూ.60,06,960 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు వివాహాలకు అడ్డంకిగా మారకుండా ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ కళాశాలలో అవగాహన సదస్సు

**కొడిమ్యాల, ఫిబ్రవరి 26,(ప్రజాజ్యోతి):**

మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ కళాశాలలో డ్రగ్స్ రహిత సమాజం, ఏఐ వినియోగం, లక్ష్య సాధనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మోటివేషనల్ స్పీకర్ లంక దాసరి శ్రీనివాస్ హాజరై మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. సీఐ నీలం రవి మాట్లాడుతూ మాదకద్రవ్యాల సేవనం, విక్రయం నేరమని హెచ్చరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ నరసింహ మోటివేషనల్ స్పీకర్ ను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సై సందీప్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

